కూటమి ప్రభుత్వ మెడలు వంచుదాం

- రైతన్నలను కాపాడుకోవడమే లక్ష్యం
- 'అన్నదాత పోరు' విజయవంతం చేయాలి
- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ పిలుపు

రొద్దం (పరిగి): రాష్ట్రంలో రైతులకు అన్యాయం చేసి, కనీసం ఎరువులను కూడా పంపిణీ చేయలేని కూటమి ప్రభుత్వం మెడలు వంచైనా అన్నదాతకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. ఆదివారం రొద్దం మండలంలోని పెద్దమంతూరు పంచాయతీ పరిధి పెద్దమంతూరు, రొప్పాల, కొత్తపల్లి గ్రామాల్లో పర్యటించారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఈనెల 9న రెవెన్యూ డివిజన్ పరిధిలో నిర్వహించ తలపెట్టిన అన్నదాత పోరు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ ఎరువులు, విత్తనాలు గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా నేరుగా రైతులకు అందేవన్నారు. ఎలాంటి కొరత లేకుండా వ్యవసాయ అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టేదన్నారు. రైతులు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు, విద్యార్థులు ఇలా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. గడిచిన పదహైదు నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. సూపర్ సిక్స్ అంటూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం క్లీన్‌బోల్డ్ అయిందని ఎద్దేవా చేశారు. నాడు జగనన్న ప్రవేశ పెట్టిన పథకాలను అమలు చేయలేక చతికిలపడి కేవలం ప్రచార ఆర్భాటాలకు మాత్రమే పరిమితమైందన్నారు.

అన్యాయాన్ని ప్రశ్నించేందుకే...

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి పంచాయతీ కేంద్రంలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, చీడపీడల నివారణ మందులను అందించినట్లు మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ గుర్తు చేశారు. నేటి కూటమి సర్కార్‌కు మాత్రం రైతులపై చిత్తశుద్ధి లేదన్నారు. ఏడాదిన్నర కాలం గడిచినా ఎరువులను అందించలేకపోవడంతో బ్లాక్ మార్కెట్‌ను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. దేశానికి వెన్నముకగా ఉన్న రైతాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఉషశ్రీచరణ్ స్పష్టం చేశారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సెప్టెంబర్ 9న ప్రతి రెవెన్యూ డివిజన్ పరిధిలో నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్యాయాన్ని ప్రశ్నించడానికి చేపడుతున్న ఈకార్యక్రమంలో రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ అశ్వర్థమ్మ, ఎంపీపీ నాగమ్మ, నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి, తిమ్మయ్య, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి: రైతుల సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫమైందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ విమర్శించారు. ఆదివారం నాగినాయని చెరువు తండాలో అన్నదాత పోరుకు సంబంధించి పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటలు సాగు చేస్తున్న రైతులకు ఎరువులు సరఫరా చేయకపోతే పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. బ్లాక్ మార్కెట్‌కు యూరియా తరలి వెళ్తోందని, అధిక ధరలకు వ్యాపారస్తులు విక్రయించి రైతులను దోచుకుంటన్నారని తెలిపారు. ఈనెల 9న రైతుల కోసం తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి రైతులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజేంద్ర, జెడ్పీటీసీ అశోక్, సర్పంచ్ అంజినాయక్, ఉప సర్పంచ్ వేణు, నాయకులు లక్ష్మీనరసప్ప, కేశవ, శ్రీనివాసులు, శివనాయక్, విశ్వనాథ్‌నాయక్, ఆదినారాయణ, నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు: పెనుకొండ ఆర్డీఓ కార్యాలయం వద్ద ఈ నెల 9 న వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'అన్నదాత పోరు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ నేత వేణురెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం హిందూపురం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో 'అన్నదాత పోరు' పోస్టర్లను ఆయన పార్టీ నాయకులతో కలిసి విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఎరువులు ముఖ్యంగా యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని, రైతులు యూరియా కోసం ఇక్కట్లు పడుతుంటే కూటమి నేతలు ఇష్టారీతిన బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని మండిపడ్డారు. అందుకే వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ పిలుపు మేరకు మంగళవారం పెనుకొండ ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా చేపడుతున్నట్లు తెలియజేశారు. నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బాలాజీ మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, చిలమత్తూరు, లేపాక్షి, హిందూపురం మండలాల కన్వీనర్లు రామకృష్ణారెడ్డి, సయ్యద్ నిస్సార్, రాము, కౌన్సిలర్లు షాజియా, రోషన్ అలీ, లేపాక్షి వైస్ ఎంపీపీ అంజన్‌రెడ్డి, నాయకులు రామ్మూర్తి, మహేష్‌గౌడ్, శ్రీరాములు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

గుడిబండ: రైతు సమస్యల పరిష్కారం ధ్యేయంగా చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ వైస్సార్‌సీపీ పోరాటం చేస్తుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ డీఎల్ యంజారేగౌడు అన్నారు. ఆదివారం స్థానిక పట్టణ కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి అన్నదాత పోరు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యంజారేగౌడు మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కోసం రైతులు అష్టకష్టాలు పడుతున్నారని, చంద్రబాబు మాత్రం రైతుల్ని బెదిరిస్తున్నారని మండిపడ్డారు. కృత్రిమ కొరతను సృష్టించి, యూరియా బ్లాక్ మార్కెట్ దందాతో కూటమి నేతలకు రూ.కోట్లు దండుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నెల 9వ తేదీన 'అన్నదాత పోరు' కార్యక్రమాన్ని పెనుకొండ ఆర్డీఓ కార్యలయం వద్ద నిర్వహిస్తున్నామని, పార్టీ నేతలు, కార్యకర్తలతో పాటు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్, స్థానిక సర్పంచ్ కరుణాకర్, పంచాయితీ అధ్యక్షుడు నాగేంద్ర, నాయకులు తిప్పేస్వామి, బుడకి రంగన్న, సయ్యద్, రామాంజి, రంగధామ, చంద్రన్న, రామచంద్ర, రాహుల్, పరుశురామ్, కరిలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత పోరుకు తరలిరండి

మడకశిరరూరల్/రొళ్ల: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఆదేశాల మేరకు ఈనెల 9న పెనుకొండలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట చేపట్టనున్న అన్నదాత పోరు కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గంలోని రైతులందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆనందరంగారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు బి.అనంతరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి వేర్వేరు ప్రకటనలో కోరారు.



సోమందేపల్లి: పోస్టర్ విడుదల చేస్తున్న మాజీ మంత్రి ఉషశ్రీచరణ్, పార్టీ శ్రేణులు



హిందూపురం: పోస్టర్ విడుదల చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేత వేణురెడ్డి, పార్టీ శ్రేణులు



రొద్దం: పోస్టర్ విడుదల చేస్తున్న మాజీ మంత్రి ఉషశ్రీచరణ్, వైఎస్సార్‌సీపీ శ్రేణులు



అమరాపురంలో పోస్టర్ విడుదల చేస్తున్న సమన్వయకర్త ఈరలక్కప్ప, పార్టీ శ్రేణులు



గుడిబండ: అన్నదాత పోరు పోస్టర్ విడుదల చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

క్లుప్తంగా

అవి.. చిరుత ఆనవాళ్లు కావు

సోమందేపల్లి : మండలంలోని చాకర్లపల్లి సమీపంలో కోళ్ల ఫారం వద్ద కనిపించిన ఆనవాళ్లు చిరుత పులివి కావని అటవీశాఖ ఎఫ్ఎస్ఓ కుళ్లాయప్ప తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో చిరుతపులి అంటూ వీడియో వైరల్ చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం కోళ్లఫారం ప్రాంతాన్ని అటవీశాఖ అధికారులు పరిశీలించారు. చిరుత జాడలు లేవని, భయాందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సీసీటీవీల్లో రికార్డు అయిన వీడియో అడవి పిల్లిగా అధికారులు తేల్చారు.

బీజేపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

అమరాపురం: మండల పరిదిలోని నిద్రగట్ట గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ కుమారుడు హనుమంతరాయ కుటుంబం బీజేపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆదివారం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప సమక్షంలో మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్ ఆధ్వర్యంలో హనుమంతరాయప్పకు పార్టీ కుండావా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హనుమంతరాయ మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ ఫలాలు సక్రమంగా అందించడం లేదని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగడం లేదనే ఉద్దేశంతో తాను పార్టీ వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్నట్లు పేర్కొన్నారు.

బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తా



చౌళూరు మధుమతిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ నాయకులు

చిలమత్తూరు: పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆమె చౌళూరులో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మడకశిర, పెనుకొండ నియోజకవర్గ పరిశీలకురాలుగా తనను నియమించారని, దీంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం చౌళూరులోని ఆమె నివాసంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆమెకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

గోరంట్ల: గోరంట్ల మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులకు టీచర్స్ డే ను పురస్కరించుకొని ఆత్మీయ ట్రస్టు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రకటించింది. ఉత్తమ అవార్డులు అందుకున్న ఉపాధ్యయులకు ఆదివరం ధర్మవారం ఎన్‌జీఓ హోమ్‌లో ఆత్మీయ ట్రస్టు, , ఏపీటీఎఫ్ ఉపాధ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యయులుగా ఎంపికై న వారిలో గోరంట్ల మండలం గుమ్మయ్యగారిపల్లి ప్రాథమిక పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్న నర్మద , రాజీవ్ కాలనీలో పనిచేస్తున్న నాగమణి, వెంకటరమణపల్లిలో పనిచేస్తున్న రామకృష్ణ ఉన్నారు.

కోనేరులో కుప్పగా విగ్రహాలు



గుడ్డం కోనేరులో సగం మాత్రమే మునిగి ఉన్న భారీ గణేశ్ విగ్రహాలు

హిందూపురం: పట్టణంలో వినాయక నిమజ్జనాలు జరిగిన గుడ్డం కోనేరులో వినాయక విగ్రహాలు కుప్పగా కుప్పగా దర్శనమిస్తున్నాయి. కోనేరులో మధ్యలో శ్రద్ధతో కొన్ని విగ్రహాలను మాత్రమే క్రేన్ సాయంతో నిమజ్జనం చేశారు. తర్వాత నిర్లక్ష్యం కారణంగా ముందుభాగంలోనే విగ్రహాలను నిమజ్జనం చేయడంతో కుప్పగా వేశారని, తిలకించడానికి వచ్చిన ప్రజలు, నిర్వాహకులు వాపోయారు. మూడు రోజులుగా మున్సిపల్ సిబ్బంది నిమజ్జనం చేసిన విగ్రహాలను పూర్తిస్థాయిలో పక్కకు తొలగించకపోవడంపై అందరూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



విగ్రహాలను పక్కకు తొలగించి కుప్పగా వేసిన దృశ్యం

రైతు సంక్షేమం పట్టని ప్రభుత్వం

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప

అగళి: రైతు సంక్షేమం గురించి కూటమి ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. అన్నదాతలకు వైఎస్సార్‌సీపీ అండగా నిలుస్తుందని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప పేర్కొన్నారు. ఈ నెల 9న పెనుకొండలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న అన్నదాత పోరుకు సంబంధించిన పోస్టర్లను నాయకులతో కలిసి మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈరలక్కప్ప మాట్లాడుతూ.. రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కూటమి ప్రభుత్వం కనికరించడం లేదన్నారు. ఎరువుల కోసం రైతులు క్యూలో నిలుచుకుంటే వారికి బఫే ఏర్పాటు చేయాలా అంటూ వ్యవసాయశాఖ మంత్రి అవహేళనగా మాట్లాడటం దారుణమని అన్నారు. అన్నదాత పోరు కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న రైతులు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేంద్రప్ప, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ జయకుమార్, సర్పంచులు ముద్దరాజు, కృష్ణప్ప, రామకృష్ణప్ప, నాయకులు నాటరాజు, లింగరాజు, అనుబంధ కమిటీ సభ్యులు బోజేగౌడ్, నాగరాజు, శ్రీనివాస్‌సులు, నాగేంద్ర, శివన్న, ఈరన్న, వినయ, జయరామప్ప, సదానంద ఆరాధ్య తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఈ నెల 9న పెనుకొండ ఆర్డీఓ కార్యాలయం వద్ద నిర్వహించే అన్నదాత పోరును వియజవంతం చేయాలని మడకశిర నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప పిలుపునిచ్చారు. ఆదివారం అమరాపురం వైఎస్సార్ సర్కిల్‌లో మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి వాగేష్, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలసి అన్నదాత పోరు పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ముఖ్యంగా రైతులు యూరియా అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఉచిత పంటల బీమా, సున్నా వడ్డీ పథకం అమలు ఊసే లేదని విమర్శించారు. అన్నదాతలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వంపై నిరసన తెలియజేస్తున్నట్లు చెప్పారు. అన్నదాతలకు న్యాయం జరిగే వరకు పోరాటం సాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగ మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ వీరక్యాతరాయప్ప, ఎస్సీ, బీసీ.సెల్ నియోజకవర్గం అధ్యక్షులు శివన్న, శివకుమార్, ఎంపీపీ ఈరన్న, వైస్. ఎంపీపీ కృష్ణమూర్తి, ఎంపీటీసీలు కెంచప్ప, హనుమంతరాయ, ధనుంజయ, నారాయణ, నాగభూషణ, మంజునాథ, సర్పంచులు సదానందగౌడ, గోవిందప్ప, నరసింహప్ప, పంచాయతీ వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు జోగింద్ర, రవికుమార్, శివారెడ్డి, సదానందగౌడ, సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకులు జేకే.మూర్తి, నబీరసూల్, ఇషాక్, నారాయణప్ప, ప్రసాద్, తిప్పయ్య, యంజేరప్ప, నాగరాజు, సురేష్, సిద్దేశ్వర తదితరులు పాల్గొన్నారు.



అగళిలో అన్నదాత పోరు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సమన్వయకర్త ఈరలక్కప్ప,నాయకులు

'ముడుపులు ముట్టందే పని జరగదు'

రొద్దం (పరిగి): ఏ పని కావాలన్నా డబ్బులివ్వాలి.. లేదంటే ఎన్నాళ్లైనా సరే కార్యాలయం చుట్టూ తిరగాల్సిందే... ఇదేం ఖర్మ మాకు మేడం అంటూ పెద్దమంతూరు గ్రామ పంచాయతీ ప్రజలు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ ఎదుట వాపోయారు. పంచాయతీ సచివాలయ పరిధిలో వీఆర్వోగా విధులు నిర్వర్తిస్తున్న రామ్మోహన్ పనితీరుపై గ్రామ పంచాయతీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పర్యటనకు వచ్చిన ఉషశ్రీచరణ్ వద్ద తమ గోడు వెళ్లబోసుకున్నారు. వీఆర్ఓ సకాలానికి అందుబాటులో ఉండకపోగా తనకు మూడు పంచాయతీలు ఉన్నాయని నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారని పేర్కొన్నారు. సదరు వీఆర్వోపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఉషశ్రీ చరణ్ హామీ ఇచ్చారు.



సంజీవప్పను పరామర్శిస్తున్న ఉషశ్రీ చరణ్

పరామర్శ

మండలంలోని పెద్దమంతూరు గ్రామ పంచాయతీకి చెందిన గోంచి నంజీవప్ప కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడున్నారు. విషయం తెలిసిన మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ అశ్వర్థమ్మ, ఎంపీపీ నాగమ్మ, నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి, తిమ్మయ్య, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణ భూమిలో పనుల అడ్డగింత

రొద్దం: మండల పరిధిలోని రొద్దకాంపల్లిలో పెనుకొండకు చెందిన ఓ వ్యక్తి ఆక్రమించిన చెరువు కట్టచదును పనులను ఆదివారం గ్రామస్తులు అడ్డుకున్నారు. రొద్దకంపల్లి పరిధి గ్రామ చెరువు కట్ట పరిధిలో సర్వే నంబరు 97 పైకి గతంలో పెనుకొండకు చెందిన ఓ వ్యక్తి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. చెరువు కట్టను సైతం చెరిపివేసేందుకు ఆదివారం జేసీబీ యంత్రంతో పనులు చేయిస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. వెంటనే తహసీల్దారు ఉదయశంకరరాజుకు సమాచారం అందించారు. ఈక్రమంలో సిబ్బందిని ఘటనా స్థలానికి పంపించారు. అనంతరం పనులు నిలిపివేయించారు. ఈఘటనపై తహసీల్దారు ఉదయశంకరరాజు 'సాక్షి'కి వివరణ ఇచ్చారు. గతంలో చెరువు కట్టకు చెందిన సదరు సర్వే నంబరు 97 భూమిని పెనుకొండకు చెందిన రామలింగప్ప అనే వ్యక్తిపై రిజిస్ట్రేషన్ జరిగిందని, దీనిపై ఫిర్యాదులను ఉన్నతాధికారులకు గ్రామస్తులు నివేదించారన్నారు. దీంతో సదరు రిజిస్ట్రార్ సస్పెండ్ అయ్యారన్నారు. రిజిస్ట్రేషన్‌కు రద్దుకు చర్యలకు ఉన్నతాధికారులకు నివేదించామని, అయినప్పటికీ రామలింగప్ప అనే వ్యక్తి చెరువు కట్టపై చేపడుతున్న పనులను రెవెన్యూ శాఖ సిబ్బంది నిలిపివేశారని స్పష్టం చేశారు.

ఇంటి గుత్తలు మార్చేందుకు అవస్థలు

- పెండింగ్‌లో 200కు పైగా దరఖాస్తులు

పెనుకొండ: నియోజకవర్గ కేంద్రమైన పెనుకొండ పరిధిలో ఇంటి, భూములు, స్థలాలకు సంబంధించిన గుత్తలు మార్చుకోవాలన్నా, రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలన్నా ప్రజలు నానా అవస్థలు పడుతున్నాయి. ఇంటి పెద్ద చనిపోయిన సమయంలో ఆ ఇంటికి సంబంధించిన మరో వ్యక్తిపై గుత్త రశీదులు లేకపోతే భూమి హక్కులు, ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ మార్చుకోవాల్సి ఉంటుంది. అయితే మున్సిపల్ కార్యాలయంలో రశీదులు ఇతర సమాచారం రాకపోవడంతో రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్టర్‌కు ఒప్పుకోవడం లేదు. దీంతో రోజు రోజుకూ సమస్య జఠిలంగా మారుతోంది. ఇప్పటికే 14 నెలల కాలంలో రెండు వందలకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రజలు రోజూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నా అధికారుల్లో మాత్రం చలనం రావడం లేదు. కేవలం అనుమతి రాలేదన్న జవాబుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విజయవాడలోని మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఆప్షన్ మార్చాల్సి ఉంది. అయితే అధికారులు సరైన స్పందన కనబరచకపోవడంతో ప్రజలకు చుక్కలు కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా మంత్రి సవిత స్పందించి సమస్య పరిష్కారమయ్యేలా చొరవ తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.



పెనుకొండ నగర పంచాయతీ కార్యాలయం

సంక్షిప్త సమాచారం

నేడు యూరియా పంపిణీ

రొళ్ల: స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయం ఆవరణలో సోమవారం రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేయనున్నట్లు ఏఓ వెంకటబ్రహ్మం తెలిపారు. ప్రస్తుతం మండలానికి 280 బస్తాలు యూరియా సరఫరా అయిందన్నారు. ముందుగా వచ్చిన రైతులకు టోకెన్లు ఇస్తామని, తర్వాత యూరియా బస్తాలు పంపిణీ చేస్తామన్నారు.

యూరియా పక్కదారి పట్టకుండా చూడాలి

అగళి: యూరియా పక్కదారి పట్టకుండా చూడాల్సిన బాధ్యత రైతు సేవా కేంద్రం అధికారులపై ఉందని తహసీల్దార్ సుబ్బరావు తెలిపారు. మండల పరిధిలోని అగళి, ఇరిగేపల్లి-2 రైతు సేవా కేంద్రంలో ఆదివారం రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని తహసీల్దార్ పరిశీలించారు. రెండు రైతు సేవా కేంద్రాల్లో 280 బస్తాలు యూరియా స్టాక్ ఉందని, మిగిలిన రైతు సేవా కేంద్రాలకు త్వరలో స్టాక్ వస్తుందని ఏఓ నాగరాజు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పెనుకొండ: పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం 26.53 లక్షల చెక్కులను మంత్రి సవిత పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన లబ్ధిదాలరులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద డబ్బు మంజూరు కాగా చెక్కుల రూపంలో ఆ మొత్తాన్ని అందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, పరిశీలకులు నరసింహారావు, మార్క్‌ఫెడ్ ఛైర్మన్ బంగారాజు పాల్గొన్నారు.

మారెమ్మకు ప్రత్యేక పూజలు

అమరాపురం: మండల పరిధిలోని కెంకెర గ్రామంలో వెలసిన మారెమ్మదేవి, గౌడచంద్రమ్మకు భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహలను మేళా తాళాలతో ఊరేగింపుగా గ్రామ పొలిమేరలోని కట్టవద్దకు తీసుకెళ్లారు. అక్కడ గంగా జలంతో శుద్ధి చేసి పూజలు చేశారు.

ఘనంగా నారాయణ గురు జయంతి వేడుకలు

పావగడ: ఆర్య ఈడిగ సామాజిక వర్గం ఆరాధ్య దైవమైన బ్రహ్మ గురు నారాయణ గురు జయంతి వేడుకలు స్థానిక తాలూకా కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కసబ ఆర్ఐ రాజగోపాల్ నారాయణ గురు చిత్రపటానికి పూజలు చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సెక్రటరి రాజేశ్, రవి, ఆర్య ఈడిగ సంఘం నాయకులు రామప్ప, మహేశ్, వీరాంజనేయ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల మూసివేత

సాక్షిబృందం: హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని ఆలయాలు ఆదివారం మధ్యాహ్నం నుంచే మూసివేశారు. చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాలు మూసివేస్తున్నామని, సోమవారం ఉదయం ఆలయాలను సంప్రోక్షణ అనంతరం భక్తులకు స్వామి వార్ల దర్శనం ఉంటుందని ఆయా ఆలయాల నిర్వాహకులు తెలిపారు.



మూతపడిన పేట వెంకటరమణస్వామి ఆలయం

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

అమరాపురం: స్థానిక ప్రాథమిక పాఠశాల మెయిన్‌లో ఆదివారం ఆరోగ్య మైత్రి కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి రోగుల నుంచి స్పందన లభించింది. చిత్రదుర్గం నుంచి వచ్చిన స్త్రీల వ్యాధి నిపుణులు డాక్టర్ జ్యోతి 75 మందిని పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. అలాగే పావగడ నుంచి వచ్చిన సామాన్య వ్యాధి నిపుణులు ఓంకార్‌నాయక్ వంద మంది రోగులను పరీక్షించారు. రోగులకు ఆరోగ్యమైత్రి కూటమి తరుపున ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

చదువుతోనే అభివృద్ధి సాధ్యం

పావగడ: చదువుతోనే అభివృద్ధి, ఆర్థిక ప్రగతి సాధ్యమని రాష్ట్ర తొగట వీర సంఘం అధ్యక్షుడు సోమశేఖర్ తెలిపారు. తాలూకాలోని వైఎన్ హొసకోట గ్రామంలో ఆదివారం నిర్వహించిన ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దివ్యాజ్ఞానానంద స్వామీజీ , తొగట వీర మహా మండలి అధ్యక్షుడు గోవిందరాజు, స్థానిక అధ్యక్షుడు జీబీ సత్యనారాయణ, గ్రామ పంచాయతీ అధ్యక్షుడు సోమణ్ణ తదితరులు పాల్గొన్నారు.